# మహి న్యూస్

www.mahinewsindia.com

MAHI NEWS

Epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక







ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 02 సంచిక : 146, ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజిలు : 8, వెల రూ. 2, /- బుధవారం -26 - ఆగష్టు - 2026

published From :YSR Kadapa circulated by Kurnool I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana




## అమెరికా చదువుపై భారత విద్యార్థుల్లో తగ్గుతున్న ఆసక్తి

అమెరికాలో అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సులకు భారత విద్యార్థుల విముఖత


గత ఏడాదితో పోలిస్తే 15 శాతం తగ్గిన దరఖాస్తులు

ట్రంప్ ప్రభుత్వ కఠిన వలస విధానాలే ప్రధాన కారణం

చదువు తర్వాత ఉద్యోగ అవకాశాలపై నెలకొన్న అనిశ్చితి

ఢిల్లీ: అమెరికాలోని విశ్వవిద్యాలయాల్లో అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సులు చేసేందుకు

## ట్రాఫిక్ చలాన్లకు కొత్త విధానం.. ఫాస్టాగ్ ఖాతా నుంచి నేరుగా వసూలుకు ప్లాన్




- ట్రాఫిక్ చలాన్లను ఫాస్టాగ్ నుంచి నేరుగా కట్ చేసే ప్రతిపాదన
- ఈ ఆలోచనపై హెచ్ఎండీఏతో చర్చిస్తున్నట్లు తెలిపిన పోలీసులు
- టెక్నాలజీతో ట్రాఫిక్ నిబంధనల అమలును పటిష్ఠం చేసేందుకు యోచన
- మెరుగైన ప్రజా రవాణా, పార్కింగ్ సౌకర్యాలు అవసరమని వెల్లడి

# స్థానిక ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే వైసీపీదే విజయం

- పోటీలు లేకుండా ఏకగ్రీవాలకు తావు ఇవ్వకూడదు
- స్థానిక ఎన్నికలు కేవలం గెలుపోటములకు మాత్రమే సంబంధించినవి కావు
- క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్న కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన సమయం
- కుటుంబ సభ్యులను బరిలోకి దించేందుకు వెనుకాడవద్దని పిలుపు




అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగితే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇస్తారని మిగతా 2 లో

# 30 ఏళ్ల సంకల్పం సాకారం.. ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం

### ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

- ★ 30 ఏళ్ల క్రితం తాను శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు వెల్లడి
- ★ నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల నీటిని విడుదల చేయనున్న ప్రభుత్వం
- ★ పశ్చిమ ప్రకాశం ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ
- ★ వెలిగొండ జలాలతో ఈ ప్రాంత అభివృద్ధికి రెక్కలు వస్తాయని ధీమా



అమరావతి: ఉమ్మడి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రజల మూడు దశాబ్దాల కలను సాకారం చేస్తూ, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన వెలిగొండ ప్రాజెక్టును ఈ నెల 31వ తేదీన ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 1996లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తానే శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును, మళ్లీ తన చేతుల మీదుగానే ప్రారంభించడంపై ఆయన ఎక్స్ వేదికగా భావోద్వేగంతో స్పందించారు. మిగతా 2 లో



## ఏపీ, కర్ణాటక కలిసి పనిచేస్తే దక్షిణ భారత్‌ను అభివృద్ధి చేయాలి

కష్టకాలంలో అండగా నిలిచారు: చంద్రబాబు అరెస్టును గుర్తు చేసుకుని బళ్లారిలో లోకేశ్ భావోద్వేగం

బళ్లారిలో మంత్రి నారా లోకేశ్ కు ఘన స్వాగతం

కష్టకాలంలో అండగా నిలిచారంటూ బళ్లారి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన లోకేశ్

## 'గ్రేట్ గ్రీన్ వాల్' కార్యక్రమంలో భాగంగా తాటి వనాలను పెంచే కార్యక్రమం ప్రారంభమైంది

### కఠిన తీరప్రాంత వాతావరణాన్ని తట్టుకునే శక్తి తాటిచెట్లకు ఉంది

- తీరప్రాంతం వెంబడి 5,499 హెక్టార్లలో తాటి వనాలను ఏర్పాటు చేస్తున్నామన్న పవన్
- తుపాన్లు సంభవించినప్పుడు తీరప్రాంత గ్రామాలకు రక్షణ గోడలా పనిచేస్తాయని వెల్లడి



అమరావతి: రాష్ట్రంలోని సుదీర్ఘ తీరప్రాంతానికి సహజమైన రక్షణ కవచాన్ని ఏర్పరచేందుకు 'గ్రేట్ గ్రీన్ వాల్' ప్రాజెక్టులో భాగంగా తాటివనాలను పెంచే ప్రక్రియను ప్రారంభించినట్లు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. తీరప్రాంతం వెంబడి సుమారు మిగతా 2 లో



## సెప్టెంబరు 4న మళ్లీ సమావేశం నిర్వహిస్తాం

కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ భేటీలో ఎవరి వాదన వారిదే

అక్టోబరు 31 వరకు అవసరమైన 47 టీఎంసీలు కేటాయించాలన్న ఏపీ ఈఎన్‌సీ

అంతే స్థాయిలో తమకూ కేటాయించాలన్న తెలంగాణ ఈఎన్‌సీ

దీనిపై ఏపీ ఈఎన్‌సీ అభ్యంతరం

మళ్లీ సెప్టెంబరు 4న చర్చించాలని నిర్ణయం

## ప్రధాని మోదీకి రాహుల్, ఖర్గే లేఖ.. కులగణనపై కీలక సూచన

### కులగణన విధానంపై ఖర్గే, రాహుల్ అభ్యంతరం

- ప్రధాని మోదీకి ఇద్దరూ సంయుక్తంగా లేఖ
- ఓపెన్ ఎండెడ్ విధానంతో కులాల వివరాలు తప్పుగా నమోదయ్యే ప్రమాదం
- కులాల పేర్లతో డ్రాప్‌డౌన్ జాబితా రూపొందించాలని డిమాండ్
- తెలంగాణ, బిహార్ సర్వేల తరహాలో జాబితా రూపొందించాలని సూచన




ఢిల్లీ: కులగణనలో వివరాల సేకరణ విధానంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి ఇద్దరూ మిగతా 2 లో

## సోషల్ మీడియాను బీఆర్ఎస్ బాగా ఉపయోగిస్తోంది...

# మనం చెక్ పెట్టకపోతే ఎలా?

### ఫేస్‌బుక్, ట్విట్టర్‌లు పాతవైపోయాయి... అంతా ఇన్‌స్టాగ్రామ్‌లో నడుస్తోంది

- సాంకేతికతను ఉపయోగించుకోకపోతే అవుట్‌డేట్ అవుతారు
- రూ.100 కోట్లకు ఎకరం అమ్మి సంకలు గుద్దుకున్నారు... నేను రూ.260 కోట్లకు అమ్మా
- మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సమావేశంలో సీఎం రేవంత్ దిశానిర్దేశం



హైదరాబాద్: ఇది జెన్‌జీ యుగమని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఒడిసిపట్టుకుని వినియోగించుకోకపోతే కాలం చెల్లినవారవుతారని (అవుట్‌డేట్) ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 'సోషల్ మీడియా విస్తృతంగా వ్యాపిస్తోంది. ఫేస్‌బుక్, ట్విట్టర్‌లు పాతవైపోయాయి. ఇప్పుడు యువత ఇన్‌స్టాగ్రాంలో హల్‌చల్ చేస్తోంది. మనం కూడా ఆ బాట పట్టాలి. ఇన్‌స్టాగ్రాం ఖాతాలు తెరిచి ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను ప్రచారం చేయాలి' అని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మిగతా 2 లో

## సెప్టెంబర్ 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు.. ఎన్నికల వయసు తగ్గింపుపై కీలక తీర్మానం!

- ఎన్నికల్లో పోటీ వయసు 21 ఏళ్లకు తగ్గించాలని తీర్మానం చేసే అవకాశం
- తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపనున్న రేవంత్ ప్రభుత్వం
- నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని శాసనసభ్యులకు సూచన



హైదరాబాద్: తెలంగాణ శాసనసభ సమావేశాలు సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. సచివాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని శాసనసభ్యులకు మిగతా 2 లో



## రేవంత్ రెడ్డితో దేశ భద్రతకు ముప్పు.. ఎంపీ అర్వింద్ సంచలన వ్యాఖ్యలు

దేశ వ్యతిరేక శక్తులతో రేవంత్ రెడ్డి చేతులు కలుపుతున్నారన్న అర్వింద్

దేశంపై విషం చిమ్మే వారితో మాట్లాడి రాజకీయ లబ్ధి పొందేందుకు యత్నిస్తున్నారని వ్యాఖ్య

కేసీఆర్ కంటే రేవంత్ రెడ్డి ప్రమాదకరమైన వ్యక్తి అని వ్యాఖ్య

## జననేత,మాజీ సీఎం.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని కలిసిన మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ బాషా



తాడేపల్లి మహి న్యూస్ ఆగష్టు 25: తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, జననేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిని మాజీ డిప్యూటీ సీఎం, కడప నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.బి. అంజాద్ బాషా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కడప నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యలు, స్థానిక పరిస్థితులు, పార్టీ కార్యక్రమాలు మరియు పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను జగన్ గారి దృష్టికి తీసుకెళ్లారు. కడప నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని అన్నారు. రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నారని, ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల అండదండలతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణం



తాళ్లరేవు (మహి న్యూస్ , ఆగష్టు 25: మండల పరిధిలోని పిల్లంక గ్రామంలో గౌతమి గోదావరి పుష్కర ఘాట్ వద్ద వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ నిర్మాణ కర్త వేలూరి వెంకట కామేశ్వర శర్మ (కాశిబాబు) నేతృత్వంలో ఆలయ అర్చకులు కొండవీటి చందు, కొండవీటి సాయి స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా జరిపించారు. ఇటీవల వివాహం జరిగిన నూతన దంపతులు అప్పల శ్రీవత్స వెంకట సత్య సాయి పవన్ గణేష్




భాస్కర శర్మ, నాగ లలిత యజ్ఞేశ్వరిలచే స్వామివారికి విశేష పూజలు నిర్వహించి కళ్యాణం జరిపించారు. అనంతరం సంతాన గోపాల స్వామి పూజను భక్తిశ్రద్ధలతో జరిపించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు ఆలయానికి వివిధ రకాల పూల మొక్కలను అందజేశారు. ఈ ఆలయంలో నూతన దంపతులు ఎవరు కళ్యాణం చేయించుకున్నా ఆలయ ధర్మకర్తచే నూతన దంపతులకు స్వామివారి శేష వస్త్ర బహుకరణ, కళ్యాణం చూడడానికి వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ కమిటీ వారు ఏర్పాటు చేస్తారని కాశి బాబు తెలిపారు. అలాగే నూతన దంపతులచే సంతాన గోపాల స్వామి పూజ కూడా చేయించడం జరుగుతుందన్నారు. నూతన దంపతులచే చేయించ బడిన కళ్యాణోత్సవానంతరం భక్తులకు స్వామివారి తలంబ్రాల బియ్యం, తీర్థ ప్రసాద వితరణ



చేసారు. ఈ కార్యక్రమంలో అప్పల సూర్య కామేశ్వరరావు, మోడేకుర్తి లక్ష్మీ నాగరామ సోమయాజులు శర్మ, తోలేటి శ్రీనివాసరావు, సాగి శివరామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక సందేశాలు... దాజీ కమలేష్ పటేల్



కన్హా మహిన్యూస్ ఆగష్టు 25: బాబాజీ మహారాజ్ సందేశం: ఆలోచనా విధానం అనేది ముఖ్యంగా భౌతిక జీవితానికి సంబంధించిన అంశాలకు వర్తించే మానవ భావన. మనలాంటి మార్గంలో, ఒక ఆధ్యాత్మిక గురువు గుర్తింపు పొందడానికి చాలా కాలం ముందే ఎన్నుకోబడతారు. మానవుల దృష్టికి దూరంగా, మన స్వంత విధానంలో ఆయనకు అనుగుణంగా శిక్షణ ఇవ్వబడుతుంది. మన ప్రియమైన కమలేష్ భయపడాల్సిన పనిలేదు, అలాగే తాను ఏమిటి, భవిష్యత్తులో ఏమవుతాడు అనే దాని గురించి ప్రశ్నలు వేసుకోవాల్సిన అవసరం లేదు. సాధారణ జీవిత పాఠశాల, ప్రత్యేకించి భవిష్యత్ సహజ్ మార్గ్ మిషన్ గురువు పాఠశాల అనే ఉన్నత స్థాయి పాఠశాలలో ప్రవేశించడానికి ఆయన సిద్ధమవుతున్నారు. దైవ సంకల్పాలు ఇలాగే ఉంటాయి. ఆయన ద్వారా ఈ మిషన్ ప్రపంచంలో తన తుది ఉన్నత స్థితిని, స్థానాన్ని చేరుకుంటుంది మరియు భవిష్యత్ కాలానికి తగిన దిశను తీసుకుంటుంది. మన ప్రియమైన మరియు గొప్ప కుమారుడు ఈ విషయాలన్నింటిపైనా సమర్పణ భావంతో ఉండాలి. ఆయన మనల్ని నమ్మవచ్చు, ఎందుకంటే మనందరికంటే గొప్పవాడిగా మారడానికి అవసరమైనవన్నీ ఆయన వద్ద ఉన్నాయి. ఆయన ప్రశాంతంగా, ముఖ్యంగా మానవ అల్లకల్లోలాలకు దూరంగా ఉండాలి.

లాలాజీ మహారాజ్ సందేశం:

భవిష్యత్ గురువు తన అత్యున్నత శిఖరాన్ని, తన పవిత్ర అంకితభావాన్ని చేరుకుంటారు. ఏదో ఒక రోజు తనపై పడే బాధ్యతను స్వీకరించడానికి, ఆయన ప్రశాంతంగా ఉండి వీలైనంత ఉత్తమంగా సర్దుబాటు చేసుకోవాలి. మేము ఆయనను ఊరికే ఎంచుకోలేదు. మేము చాలా కాలంగా ఆయనను సిద్ధం చేస్తున్నాము మరియు ఆయన మా నిరీక్షణలను నెరవేరుస్తారు. తనకు సంబంధం లేని వివాదాలకు మరియు మానవ నైచ్యానికి ఆయన దూరంగా ఉండాలి.

ఎస్. పార్థసారథి మహారాజ్ సందేశం:

కమలేష్ మనందరికంటే గొప్పవాడవుతాడు. గురువు యొక్క విధి ప్రకారం మేము ఆయనను ఇబ్బందులకు గురిచేశాము, మరియు ఆయన విధి గొప్పది. ఆయన బలంగా మరియు చక్కగా సిద్ధమై ఉన్నాడు. మేము ఎల్లప్పుడూ ఆయన పక్కనే ఉంటాము. ఇవి చిన్న విషయమేమీ కాదు. ఆయన చాలా అనుకూలతలతో తన కోసం వేచి ఉన్న వైపు పయనిస్తారు.

స్వామి వివేకానంద సందేశం:

నా ప్రియమైన సోదరీ మేము నీలో ప్రేరేపించే విషయాలను తెలియజేయడానికి నీవు మరొకసారి బలాన్ని అందించావు. నీ ప్రియమైన కమలేష్‌కు అంతా శుభమే జరుగుతుంది. చాలా కొద్దిమంది గురువులు మాత్రమే ఈ విధంగా సిద్ధం చేయబడ్డారు. ఈ మిషన్‌లో నీ పాత్ర సాధారణమైనది కాదు. ఆయన చాలా విషయాల్లో అత్యంత గొప్పవాడిగా మరియు అత్యంత క్రియాశీలకంగా ఉంటాడు.

## సెయింట్ ప్యాట్రిక్స్ అకాడమీలో ఘనంగా జరిగిన ఓనమ్ మహోత్సవం





(మహి న్యూస్ రావులపాలెం ఆగస్టు 25 ) : రావులపాలెం సెయింట్ ప్యాట్రిక్స్ అకాడమీలో అకాడమీ ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ బినోయ్ అధ్యక్షతన ఓనమ్ పండుగ ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అకాడమీ కమ్యూనిటీ లీడర్ రెవరెండ్ బ్రదర్ బోస్కో తో కలిసి రెవరెండ్ బ్రదర్ బినోయ్ జ్యోతి ప్రజ్వలనము చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రెవరెండ్ బ్రదర్ బినోయ్ మాట్లాడుతూ తెలుగు ప్రజలు సంక్రాంతి పండుగను ఎంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారో కేరళ ప్రజలు ఓనమ్ పండుగను అంతే భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. భాష ,ప్రాంతీయ బేధములు లేకుండా మన అకాడమీలో పనిచేస్తున్న కేరళ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరికీ సెయింట్ ప్యాట్రిక్స్ అకాడమీ తరపున ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రెవరెండ్ బ్రదర్ బోస్కో మాట్లాడుతూ జాతీయ మరియు ప్రాంతీయ పండుగలు జరుపుకోవడం మనలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా ఒకరికొకరు సహకరించుకుంటూ



మానవులందరూ ఒక్కటే అని సాటి చెప్పడం పండుగలు యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని మహాబలి చక్రవర్తి వలె త్యాగగుణం కలిగి ఉండాలని అన్నారు. మన అకాడమీలో అన్ని పండుగలను కూడా ఐక్యమత్యంతో జరుపుకుంటూ ఒకరికొకరు సహకరించుకోవడం చూస్తూ ఉంటే నాకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని ఇకపై కూడా మీరందరూ కలిసిమెలిసి అన్ని పండుగలను జరుపుకోవాలని ఆశిస్తూ విద్యార్థులందరికీ ఓనమ్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఈ కార్యక్రమ నిర్వహణను చూసి విద్యార్థులుగా మీరు కూడా నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని అన్నారు.అకాడమీ స్పోర్ట్స్ సెక్రటరీ రెవరెండ్ బ్రదర్ శశి రాజు , కోఆర్డినేటర్లు , ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి: బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు..




బాపట్ల జిల్లా ఆగస్టు 25.: : 112 మంది లబ్ధిదారులకు రూ. 71,92,793/- విలువైన జవీ=ఖీ చెక్కుల పంపిణీ ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి సి ఎం ఆర్ ఎఫ్ ఒక వరమని, బాధితులకు మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం అండగా నిలుస్తుందని బాపట్ల ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు పేర్కొన్నారు. బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 112 మంది అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన రూ. 71,92,793/- విలువ గల జవీ=ఖీ చెక్కులను ఎమ్మెల్యే గారు స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు.

మండలాల వారీగా విడుదలైన నిధుల వివరాలు:

| క్ర.సం. | మండలం పేరు | లబ్ధిదారుల సంఖ్య | మంజూరైన మొత్తం |
|---|---|---|---|
| 1 | బాపట్ల మండలం | 39 మంది | రూ. 21,16,007/- |
| 2 | బాపట్ల పట్టణం | 22 మంది | రూ. 12,53,240/- |
| 3 | పిట్టలవానిపాలెం మండలం | 24 మంది | ం ˇ ా . 20,49,234/- |
| 4 | కర్లపాలెం మండలం | 27 మంది | రూ. 17,74,312/- |
| | ిమొత్తంి | ి112 మందిి | ి ం ˇ ా . 71,92,793/-ి |

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నిరుపేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ఆసుపత్రి ఖర్చుల భారంతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా ఈ నిధులు మంజూరు చేయడం జరుగుతోంది. బాపట్ల నియోజకవర్గంలో ఏ ఒక్క పేదవాడు వైద్యం కోసం ఇబ్బంది పడకూడదన్నదే మా సంకల్పం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తాం. ముఖ్యమంత్రి గారు నిరంతరం ప్రజల కష్టాలను ఆలకించి, తక్షణమే స్పందిస్తున్నారని, అందుకు ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులే నిదర్శనమని పేర్కొన్నారు. ఎటువంటి మధ్యవర్తులు లేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. బాపట్ల నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తానూ, ప్రభుత్వం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందుకున్న 112 మంది లబ్ధిదారుల వివరాలు:

1. అల్లూరి శశికాంత్ (మంతెనవారిపాలెం, పి.వి.పాలెం) - రూ. 5,00,000/-
2. కాకర్లపూడి మాధవి (ఖాజీపాలెం, పి.వి.పాలెం) - రూ. 3,00,000/-
3. ముదునూరి సుధారాణి (యేత్రవారిపాలెం, కర్లపాలెం) - రూ. 2,33,135/-
4. ఆసోది చిన అంకిరెడ్డి (పోతురాజు కొత్తపాలెం, బాపట్ల) - రూ. 2,07,266/-
5. మువ్వా భాగ్యలక్ష్మి (వింజమూరి వారి వీధి, బాపట్ల టౌన్) - రూ. 2,05,351/-
6. మన్నె శ్రీ తులసి (చుండూరుపల్లి, బాపట్ల) - రూ. 2,00,000/-
7. పల్లపాట్ల శ్రీనివాసరావు (జి.ఎన్.పాలెం, పి.వి.పాలెం) - రూ. 1,99,812/-
8. జోగి అశోక్ (చింతావారిపాలెం, బాపట్ల) - రూ. 1,84,726/-
9. ముదునూరి శ్రీనివాసరాజు (కర్లపాలెం) - రూ. 1,69,527/-
10. మిక్కిలి వసంతరావు (చింతాయపాలెం, కర్లపాలెం) - రూ. 1,50,991/-
11. సయ్యద్ అస్మతున్నీసా (రసూల్‌పేట, పి.వి.పాలెం) - రూ. 1,46,138/-
12. కాగిత జాన్ రాజ్ (వెంగళ్ విహార్, బాపట్ల టౌన్) - రూ. 1,43,537/-
13. పారేపల్లి వెంకటేశ్వరరావు (కర్లపాలెం) - రూ. 1,25,938/-
14. పిట్టు సుబ్బారెడ్డి (పిట్టువారిపాలెం, పి.వి.పాలెం) - రూ. 99,782/-
15. బూర్ల రవీంద్ర (కర్లపాలెం) - రూ. 90,000/-
16. గుంటిపల్లి వెంకటేశ్వర్లు (భర్తిపూడి, బాపట్ల) - రూ. 87,226/-
17. భేతాళం ఝాన్సీ రాణి (శ్రీనివాస నగర్, బాపట్ల టౌన్) - రూ. 85,811/-
18. కొక్కిలిగడ్డ ఏడుకొండలు (పల్లెపాలెం, బాపట్ల) - రూ. 84,928/-
19. ఆసోది శారద (ఎమ్.వి.రాజుపాలెం, కర్లపాలెం) - రూ. 84,258/-
20. జలది సంతోషం (దాస్ నగర్, కర్లపాలెం) - రూ. 81,439/-
21. షేక్ మహబూబ్ సుభాని (కొత్త నందాయపాలెం, కర్లపాలెం) - రూ. 80,000/-
22. దొంతినేని వెంకట రామయ్య (చింతాయపాలెం, కర్లపాలెం) - రూ. 77,679/-
23. మహమ్మద్ అసద్ (రసూల్‌పేట, చందోలు) - రూ. 75,000/-
24. కుంచాల అర్జున్ రెడ్డి (సమ్మెటవారిపాలెం, కర్లపాలెం) - రూ. 72,889/-
25. భట్రాజు పోలరాజు (మంతెనవారిపాలెం, పి.వి.పాలెం) - రూ. 71,922/-
26. మనం సుజాత (బాలకృష్ణాపురం, బాపట్ల టౌన్) - రూ. 71,835/-
27. తులసి సాయి దాస్ (స్వనగరాపురం, బాపట్ల టౌన్) - రూ. 71,713/-
28. కేనన వెంకట్రామయ్య (పిట్టలవానిపాలెం) - రూ. 71,114/-
29. చొక్కా దిలీప్ (అడవిపల్లెపాలెం, బాపట్ల) - రూ. 70,300/-
30. కోకి వెంకటేశ్వరరెడ్డి (బాసివిరెడ్డి పాలెం, బాపట్ల) - రూ. 70,000/-
31. జెట్టి శ్యామల (గద్దంవారిపాలెం, పి.వి.పాలెం) - రూ. 70,000/-
32. పులుగు మల్లేశ్వరి (రెడ్లపాలెం, పి.వి.పాలెం) - రూ. 70,000/-
33. జాన్సీ శ్రీనివాసరావు (మండూరుపల్లి, బాపట్ల) - రూ. 69,162/-
34. కె. వెంకటేశ్వర్లు (బాపట్ల పట్టణం) - రూ. 69,000/-
35. ఇనగంటి ప్రవీణ్ కుమార్ (అప్పికట్ల, బాపట్ల) - రూ. 68,350/-
36. మారిన అజయ్ కుమార్ రెడ్డి (మున్నంవారి వీధి, బాపట్ల టౌన్) - రూ. 67,470/-
37. మేదిబోయిన చిన్నఎల్లమందారెడ్డి (కొత్తపాలెం, బాపట్ల) - రూ. 65,141/-
38. సాంఖ్య వెంకటేశ్వర్లు (పిట్టలవానిపాలెం) - రూ. 62,470/-
39. మద్దిబోయిన రుద్రమణికంఠ (మారకవారిపాలెం, కర్లపాలెం) - రూ. 62,394/-
40. దండా దుర్గా ప్రసాద్ (పటేల్ నగర్, బాపట్ల టౌన్) - రూ. 56,441/-
41. కాక లక్ష్మి (కంకటపాలెం, బాపట్ల) - రూ. 56,084/-
42. మల్లెల వెంకాయమ్మ (జమ్ములపాలెం, బాపట్ల) - రూ. 55,000/-
43. నంగు జ్ఞానేశ్వర రెడ్డి (పోతురాజు కొత్తపాలెం, బాపట్ల) - రూ. 53,184/-
44. ముద్రబోయిన అనుష (చెరువు ఉప్పరపాలెం, బాపట్ల) - రూ. 51,670/-
45. కొమ్మనబోయిన శ్రీధర్ (జగన్నాధపురం, బాపట్ల టౌన్) - రూ. 51,311/-
46. షేక్ మహబూబీ (కొత్తపేట, బాపట్ల టౌన్) - రూ. 51,260/-
47. ద్రాక్షారామం నాగ వెంకట గౌతమ్ కృష్ణ (భావాపురి కాలనీ, బాపట్ల టౌన్) - రూ. 50,914/-
48. సమ్మెట వీరారెడ్డి (సమ్మెటవారిపాలెం, కర్లపాలెం) - రూ. 50,250/-
49. బోలగాని మాధవి (పిట్టలవానిపాలెం) - రూ. 50,028/-
50. వాసిపల్లి సీతమ్మ (ఆదర్శ నగర్, బాపట్ల) - రూ. 49,219/-
51. పొదర్తి పున్నయ్య (కంకటపాలెం, బాపట్ల) - రూ. 48,167/-
52. పాలపర్తి వరం (హనుమంతరావు కాలనీ, బాపట్ల టౌన్) - రూ. 46,127/-
53. గోసాల మాములు (కృపానగర్, బాపట్ల) - రూ. 45,836/-
54. యేత్ర వెంకట శివారెడ్డి (యేత్రవారిపాలెం, కర్లపాలెం) - రూ. 45,010/-
55. మారుప్రోలు కొండలు రెడ్డి (మారుప్రోలువారిపాలెం, బాపట్ల) - రూ. 43,727/-
56. చీరాల దండు రెడ్డి (యేత్రవారిపాలెం, కర్లపాలెం) - రూ. 43,041/-
57. కోట కోటేశ్వరమ్మ (కొత్తపాలెం, బాపట్ల) - రూ. 42,508/-
58. పిటా చుక్కమ్మ (నందిరాజు తోట, బాపట్ల) - రూ. 42,025/-
59. దొంతిన వెంకట గోపి రెడ్డి (కుక్కలవారిపాలెం) - రూ. 41,365/-
60. ఎనుముల నూరమ్మ (పోతనకట్టవారిపాలెం, పి.వి.పాలెం) - రూ. 41,084/-
61. సమ్మెట కోటి రెడ్డి (సత్యవతిపేట, కర్లపాలెం) - రూ. 41,084/-
62. కప్పల సత్యనారాయణ (జి.ఎన్.పాలెం, పి.వి.పాలెం) - రూ. 41,048/-
63. చింతా లక్ష్మమ్మ (ముత్తాయపాలెం, బాపట్ల) - రూ. 40,227/-
64. షేక్ నజీరుద్దీన్ (బాపట్ల పట్టణం) - రూ. 39,420/-
65. దుండి కేశవమ్మ (దుండివారిపాలెం, కర్లపాలెం) - రూ. 39,333/-
66. షేక్ కరీముల్లా షరీఫ్ (రసూల్‌పేట, చందోలు) - రూ. 39,205/-
67. కాపూరి ప్రసాద రెడ్డి (దుండివారిపాలెం, కర్లపాలెం) - రూ. 38,392/-
68. చింతమనేని అరుణ కుమారి (గుడిపూడి, బాపట్ల) - రూ. 37,983/-
69. మోపర్తి సునీత (ఎమ్.ఆర్. నగర్, బాపట్ల టౌన్) - రూ. 37,983/-
70. ఆసోది సూరి బాబు (పాతపాలెం, బాపట్ల టౌన్) - రూ. 37,878/-
71. చోడిపిల్లి గంగరాజు (అడవిపల్లెపాలెం, బాపట్ల) - రూ. 35,786/-
72. తుమ్మ శ్రీనివాసుల రెడ్డి (ఎమ్.వి.రాజుపాలెం, కర్లపాలెం) - రూ. 35,000/-
73. జెట్టి వర కుమారి (ఖాజీపాలెం, పి.వి.పాలెం) - రూ. 35,000/-
74. కారి సుందరమ్మ (నందిరాజు తోట, బాపట్ల) - రూ. 35,000/-
75. దేవిరెడ్డి వెంకట శివరావు (గణపవరం, కర్లపాలెం) - రూ. 34,816/-
76. దేవరపల్లి ఇమ్మానుయేల్ (జగన్నాధపురం, బాపట్ల టౌన్) - రూ. 33,000/-
77. ఎనుముల వీరయ్య (అల్లూరు, పి.వి.పాలెం) - రూ. 32,786/-
78. సీలం రాంబాబు (సీలంవారిపాలెం, కర్లపాలెం) - రూ. 32,324/-
79. కోక ఈశ్వర నాగ వరప్రసాద్ (రామకృష్ణ పురం, బాపట్ల టౌన్) - రూ. 31,600/-
80. జొన్నవిత్తుల కృష్ణవేణి (అడవిపల్లెపాలెం, బాపట్ల) - రూ. 30,786/-
81. నర్రా లక్ష్మి తిరుపతమ్మ (జి.ఎన్.పాలెం, పి.వి.పాలెం) - రూ. 30,000/-
82. ఆరేపల్లి శ్రీనివాసరావు (భావనంవారిపాలెం, పి.వి.పాలెం) - రూ. 30,000/-
83. పమిడి మల్లేశ్వరమ్మ (పెదగొల్లపాలెం, కర్లపాలెం) - రూ. 30,000/-
84. రుక్కుం ఇందిర (కొత్తపేట, బాపట్ల టౌన్) - రూ. 30,000/-
85. కుంచాల వేణు బాబు రెడ్డి (పాత నందాయపాలెం, కర్లపాలెం) - రూ. 30,000/-
86. పులుగు విజయ లక్ష్మి (చినపులుగువారిపాలెం, కర్లపాలెం) - రూ. 29,641/-
87. నిజాంపట్నం మార్కండేయులు (గణపవరం, కర్లపాలెం) - రూ. 29,162/-
88. ఇనుకుల శివారెడ్డి (సమ్మెటవారిపాలెం, కర్లపాలెం) - రూ. 28,914/-
89. కొట్చర అంకారావు (పూండ్ల, బాపట్ల) - రూ. 27,100/-
90. జలసూత్రం లావణ్య (చెరువు ఉప్పరపాలెం, బాపట్ల) - రూ. 25,574/-
91. బోలగాని వెంకట రావు (పిన్నిబోయినవారిపాలెం, బాపట్ల) - రూ. 25,114/-
92. పంగులూరి పార్వతి (కంకటపాలెం, బాపట్ల) - రూ. 25,000/-
93. కోట పొల్లి రెడ్డి (బెతపూడి, బాపట్ల) - రూ. 25,000/-
94. సురద సూకరత్నం (అడవిపల్లెపాలెం, బాపట్ల) - రూ. 23,920/-
95. సిరిపిల్లి లక్ష్మి (అడవిపల్లెపాలెం, బాపట్ల) - రూ. 23,920/-
96. పర్వతారెడ్డి ధనలక్ష్మి (కొండుభొట్లవారిపాలెం, బాపట్ల) - రూ. 23,603/-
97. నిజాంపట్నం పార్వతి (భర్తిపూడి, బాపట్ల) - రూ. 23,400/-
98. దొంతిబోయిన శ్రీనివాస రెడ్డి (దరివాడ కొత్తపాలెం, బాపట్ల) - రూ. 22,060/-
99. బోడపాటి యామిని (బాపట్ల పట్టణం) - రూ. 21,588/-
100. షేక్ ఫజులున్ (పేరలి, కర్లపాలెం) - రూ. 21,095/-
101. ఏవూరి వెంకట సుబ్బారావు (పిట్టలవానిపాలెం) - రూ. 20,688/-
102. తన్నేరు రాజ్య లక్ష్మి (వేదుళ్ళపల్లి, బాపట్ల) - రూ. 20,650/-
103. తోట శివారెడ్డి (జి.ఎన్.పాలెం, పి.వి.పాలెం) - రూ. 20,000/-
104. గోకరాజు నిఖిల్ వర్మ (జి.ఎన్.పాలెం, పి.వి.పాలెం) - రూ. 20,000/-
105. బోకండుల ప్రశాంతి (అడవిపల్లెపాలెం, బాపట్ల) - రూ. 20,000/-
106. అంకిరెడ్డి శ్రీలక్ష్మి (కోటవారి వీధి, బాపట్ల టౌన్) - రూ. 20,000/-
107. ఉప్పు భువన శివ నందిని (భావరాజు తోట, బాపట్ల టౌన్) - రూ. 18,460/-
108. బూర్ల అలేఖ్య (కర్లపాలెం) - రూ. 18,000/-
109. గావిని నాగరాజు (జి.ఎన్.పాలెం, పి.వి.పాలెం) - రూ. 15,000/-
110. బల్లా జ్యోత్స్న (భర్తిపూడి, బాపట్ల) - రూ. 15,000/-
111. షేక్ షాహీనా బేగం (ఇస్లాంపేట్, బాపట్ల టౌన్) - రూ. 12,541/-
112. గంగుల శివ పార్వతి (జి.ఎన్.పాలెం, పి.వి.పాలెం) - రూ. 8,157/-

## పలమనేరు రేంజ్‌లో డ్రోన్ ద్వారా 6000 విత్తనపు బంతుల వెదజల్లే కార్యక్రమం



పలమనేరు 25 : అటవీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పలమనేరు రేంజ్, కలువపల్లి సెక్షన్ పరిధిలో వినూత్న రీతిలో డ్రోన్ సహాయంతో విత్తనపు బంతుల వెదజల్లే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వాచ్ టవర్, లోతువంక ప్రాంతం (కంపార్ట్‌మెంట్ నెం. 295, మోర్దానా రిజర్వ్ ఫారెస్ట్, ఎం.కోటూరు బీట్) నల్లగట్టు ప్రాంతం (కంపార్ట్‌మెంట్ నెం. 304, టేకు మంద రిజర్వ్ ఫారెస్ట్, టేకు మంద బీట్) లలో సుమారు 6000 విత్తనపు బంతులను డ్రోన్ ద్వారా వెదజల్లారు. ఈ సందర్భంగా అధికారులుమాట్లాడుతూ.... అడవుల పునరుద్ధరణ, పచ్చదనం పెంపుదల జీవవైవిధ్య పరిరక్షణలో భాగంగా, వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకుని ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. డ్రోన్ టెక్నాలజీ వల్ల మనుషులు చేరుకోలేని కష్టతరమైన ప్రాంతాల్లో కూడా తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో విత్తనాలు వెదజల్లడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చంప్లా నాయక్, సెక్షన్, బీట్ అధికారులు రమేష్, సుకుమార్, యుగంధర్, శ్రీలక్ష్మి,అటవీ శాఖ సిబ్బంది, కాలపల్లి హై స్కూల్ విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికైన వి.గురు రాజా రావు



పలమనేరు ఆగస్టు 25 : ఈనెల 23వ తేదీ ఏలూరులో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర స్థాయి ఎన్నికల్లో చిత్తూరు జిల్లాకు చెందిన గురు రాజారావు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా నన్ను ఎంపిక చేయడానికీ నాకు సంపూర్ణ సహకారం అందించిన రాష్ట్ర,జిల్లా కార్యవర్గ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి అనేది ఒక హోదా కాదని నాకు అప్పచెప్పిన భాధ్యతగా భావించి రాష్ట్ర సంఘం వారు నిర్దేశించిన కార్యక్రమాలను నిర్వహించుటకు మీ అందరి సహకారం వుండాలని కోరుకుంటూ రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులకు, సంఘ సభ్యులకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

## చిత్తూరు మాజీ కార్పొరేటర్ వసంత కుమార్ మృతికి నివాళులు




పలమనేరు ఆగస్టు 25: చిత్తూరు మాజీ కార్పొరేటర్ మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వసంత కుమార్ మృతికి పలమనేరు టీడీపీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. పలమనేరు పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద వసంత కుమార్ ఫ్లెక్సీ కి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి అనుచరుడిగా నియోజకవర్గంలోనూ తనదైన ముద్ర వేసుకున్న వసంత కుమార్ లేని లోటు భర్తీ చేయలేనిదని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరుకున్నారు. అనంతరం చిత్తూరులో జరిగిన వసంత కుమార్ అంత్యక్రియలకు ఇక్కడి నుంచి భారీగా తరలివెళ్లారు. ఈ సంతాప కార్యక్రమంలో నాయకులు కుట్టి, గిరి, ఖాజా, శ్రీధర్, నాగరాజు, రూపేష్, మబ్బాషా, రామ్మూర్తి నాయుడు, సురేష్, లోకేష్, చిన్నీ, సుబ్బు పర్వీన్, వీరప్ప, శ్రీనివాసులు, జనసేన నాయకులు పూల చైతన్య, నాగరాజు, రమేష్ తదితరులున్నారు.

## ఖాజీపాలెంలో పోలీసుల అవగాహన సదస్సు - ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు పిలుపు...




బాపట్ల జిల్లా చందోలు, ఆగస్టు 25: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని చందోలు ఎస్ఐ గ్రామస్తులకు పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా చందోలు మండలం ఖాజీపాలెం గ్రామాన్ని సోమవారం తాను మరియు తన సిబ్బందితో కలిసి సందర్శించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. 1. ఎన్నికల శాంతిభద్రతలు: స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు గ్రామస్తులు పోలీసులకు సహకరించాలని, ఎలాంటి గొడవలకు తావులేకుండా చూడాలని సూచించారు. 2. శిరోరక్ష – ప్రాణరక్ష: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వివరించారు. 3. గంజాయి, ఎన్ డి పి ఎస్ నివారణ: యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని, గ్రామంలో ఎవరైనా గంజాయి విక్రయిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. 4. మహిళల భద్రత: మహిళలపై వేధింపులు, గృహ హింస వంటి ఘటనలు జరిగితే భయపడకుండా 100 లేదా 112, దిశా యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని అవగాహన కల్పించారు. 5. సైబర్ నేరాలు: ఆన్‌లైన్ మోసాలు, లోన్ యాప్‌లు, ఓ ఎల్ ఎక్స్ మోసాలు, ఫేక్ లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులకు ఓ టి పి లు, బ్యాంక్ వివరాలు ఇవ్వవద్దని హెచ్చరించారు. 6. సీసీటీవీల ప్రాధాన్యత: నేర నియంత్రణ, నేర పరిశోధనలో సీసీటీవీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి ఇంటి వద్ద, కూడళ్లలో, వ్యాపార సముదాయాల వద్ద సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఎస్ఐ కోరారు.

## శ్రీ తిరుపతి గంగమ్మ గుడి వద్ద అన్నదానం






పలమనేరు ఆగస్టు 25( అఖండ సూర్య) : పట్టణ సమీపంలోని ఘంటావూరు బీసీ కాలనీలో వెలసి ఉండు శ్రీ తిరుపతి గంగమ్మ దేవస్థానంలో మంగళవారం సాయంకాలం శ్రీ గంగమ్మ గుడి చైర్మన్ స్వర్ణ నంది అవార్డు గ్రహీత డాక్టర్ మురుగన్ ఆధ్వర్యంలో శ్రీ తిరుపతిగంగమ్మ తల్లికి విశేష పుష్పాలంకరణతో పాటు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. గంగమ్మ తల్లిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలను రాముస్వామి పంచిపెట్టారు. అనంతరం గంగమ్మ దేవాలయం వద్దకు చేరుకున్న భక్తులకు ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వేమూరులో ఐదుగురికి ఏడు లక్షల డెబ్బై ఏడు వేల వైద్య సహాయం

### శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు చేతుల మీదుగా పత్రాల పంపిణీ.



బాపట్ల జిల్లా వేమూరు, ఆగస్టు 25: : వేమూరు నియోజకవర్గానికి చెందిన ఐదుగురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మొత్తం ఏడు లక్షల డెబ్బై ఏడు వేల రెండు వందల అరవై రూపాయల వైద్య సహాయం మంజూరైంది. ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స పొందుతున్న బాధితుల వైద్య ఖర్చులకు సంబంధించిన పత్రాలను వేమూరు శాసనసభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు సిఫారసు లేఖ ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించగా, ప్రభుత్వం రుణ అనుమతి పత్రం రూపంలో ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. మంజూరైన పత్రాలను శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు బాధిత కుటుంబాలకు అందజేశారు.

మంజూరైన సహాయం వివరాలు:

చుండూరు మండలం మోదుకూరు గ్రామానికి చెందిన ముళ్లపూడి గౌతమ్ (చిన్నారి) కి రెండు లక్షల యాభై ఒక వేల మూడు వందల ఐదు రూపాయలు, కొల్లూరు మండలం తాడిగిరిపాడుకు చెందిన కనపర్తి మోహన్ రావుకు ఒక లక్ష వెయ్యి ముప్పై రూపాయలు, వేమూరు మండలం జంపని గ్రామానికి చెందిన కొల్లిపర వెంకటేశ్వరరావుకు ఒక లక్ష ఇరవై రెండు వేల తొమ్మిది వందల నలభై ఒక రూపాయలు, అమృతలూరు మండలం ప్యాపర్రు గ్రామానికి చెందిన లిగినేని మోహన్ రావుకు రెండు లక్షల యాభై ఒక వేల నాలుగు వందల అరవై రూపాయలు, చుండూరు గ్రామానికి చెందిన కోట సూర్యవతికి యాభై వేల ఐదు వందల ఇరవై నాలుగు రూపాయలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తోందన్నారు. అత్యవసర వైద్య చికిత్స అవసరమైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసాగా నిలుస్తోందని తెలిపారు.

## చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ..

### వైద్య సేవలు, క్రిటికల్ కేర్ పనులపై, కలెక్టర్, ఎమ్మెల్యే సమీక్ష.



బాపట్ల జిల్లా చీరాల, ఆగస్టు 25: చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం , జిల్లా కలెక్టర్ బి. వినోద్ కుమార్, స్థానిక శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఆసుపత్రిలోని పలు విభాగాలతో పాటు అత్యవసర విభాగం, చిన్నపిల్లల వార్డులను వారు పరిశీలించారు. వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో రూ.23.75 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రి ప్రాంగణంలో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ ఏర్పాట్లను పరిశీలించి, పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ, చీరాల ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. క్రిటికల్ కేర్ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే అత్యవసర వైద్య సేవలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

## ఈవీఎం గోడౌన్‌లను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



గుంటూరు జిల్లా ఆగస్టు 25 : జిల్లా లోని ఈ.వి.యం గోడౌన్ లను జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ మంగళవారం తనిఖీ చేశారు. స్థానిక ఆర్ డి ఓ కార్యాలయం ఆవరణలో రేపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని ఇ.వి.యం గోడౌన్ లను నెలవారీ తనిఖీలలో భాగంగా పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన గదుల వద్ద భద్రతా చర్యలు, సీసీ కెమెరాల పనితీరు, గోడౌన్ తాళాలు, సీల్‌లను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గోడౌన్ పరిసరాల్లో నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు. రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ తనిఖీలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ ఎస్ కె. ఖాజావలి, గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కె. శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 28న ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర సదస్సును విజయవంతం చేద్దాం

### గుంటూరు జిల్లా నుంచి తరలివెళ్లనున్న 200 మందికిపైగా ఉద్యోగులు

### ఉద్యోగుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం

### ఏపీజేఏసీ అమరావతి జిల్లా చైర్మన్ కిరణ్ కుమార్



గుంటూరు ఆగస్టు 25: విజయవాడలో ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని జిల్లా చైర్మన్ కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, జిల్లా చైర్ పర్సన్ భువనేశ్వరి పిలుపునిచ్చారు. స్థానిక రెవెన్యూ భవన్లో ఏపీ జేఏసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సుకు సంబంధించిన సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర సదస్సు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీ జేఏసీ అమరావతి జిల్లా చైర్మన్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీన విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య ఆడిటోరియంలో నిర్వహించనున్న సదస్సు ఉద్యోగుల హక్కుల భద్రతకు కవచంలా నిలుస్తోందని, గుంటూరు జిల్లా నుంచి 200 మందికిపైగా ఉద్యోగులు వెళ్ళబోతున్నామని స్పష్టం చేశారు. తక్షణమే 12వ పీఆర్సీ కమీషనర్ ను నియమించాలని, ఆర్థిక భారాన్ని దృష్టిలో ఉంచుకొని ఐఆర్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులకు రావల్సిన 5 పెండింగ్ డీఏ బకాయిలను వెంటనే చెల్లించాలని, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్, ఏఏఎస్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయాలని విన్నవించారు. రిటైర్డ్ ఉద్యోగులకు అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ ను గతంలో మాదిరి 10, 15 శాతం ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను తక్షణమే క్రమబద్ధీకరించాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని కోరారు, ఇలా 29 ప్రధాన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని ఉద్యోగులందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీజేఏసీ అమరావతి అనుబంధ సంఘాలు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## యానాంలో 27న ప్రధానితో వీడియో కాన్ఫరెన్స్




యానం, మహి న్యూస్, ఆగస్టు 25: జాతీయ క్రీడా దినోత్సవం--2026 సందర్భంగా మేరా యువ భారత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఖేలో ఇండియా సంవాద్ -- క్రీడలపై ప్రధానితో సంభాషణ' కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 27న యానాంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు జిల్లా యువజన అధికారి అబ్దుల్ ఫరూక్ ఖాన్, జాతీయ సేవా పథకం ప్రాంతీయ సమన్వయకర్త చింతపల్లి కృష్ణ సుధాకర్, భారత క్రీడా ప్రాధికార సంస్థ శిక్షణా కేంద్రం ఇన్‌చార్జి ఉదయ్ కుమార్ తెలిపారు. యానాం ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆగస్టు 27న ఉదయం యానాం ఎన్ఐటీ స్టూడియోలో ప్రధానమంత్రి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని యువతను ఏకకాలంలో భాగస్వామ్యం చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడలు, శారీరక దారుఢ్యం, యువత ఆధారిత దేశ నిర్మాణం వంటి అంశాలపై ప్రధానమంత్రి సందేశాన్ని దేశ యువతకు నేరుగా అందించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రధాని వీడియో ప్రసంగం అనంతరం స్థానికంగా 'యువ సంవాద్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి, క్రీడా ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడం, 2036 ఒలింపిక్స్‌కు యువతను సిద్ధం చేయడం, యువత నాయకత్వం, పాలనలో యువత భాగస్వామ్యం, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో యువత పాత్ర తదితర అంశాలపై యువత తమ అభిప్రాయాలు, ఆలోచనలు, సూచనలను పంచుకునే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ వాలంటీర్లు, విద్యార్థులు, క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## వీరేశ్వర స్వామి ఆలయంలో నందీశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు



తాళ్లరేవు, మహి న్యూస్, ఆగస్టు, 25: కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం సుంకరపాలెం గ్రామంలో కొలువై ఉన్న పురాతన శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి వారి ఆలయంలో త్రయోదశి సందర్భంగా నందీశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీకంఠం భీమేశ్వర శర్మ బ్రహ్మత్వంలో తడాల ఈశ్వర్ ప్రసాద్, జానకి దేవి దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రతి నెల త్రయోదశి రోజున దాతల సహకారంతో నందీశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నందీశ్వర స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## వృద్ధుల సంక్షేమం, సంరక్షణ బాధ్యత పూర్తిగా వారి వారసులపైనే ఉంది

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

బాపట్ల జిల్లా ఆగస్టు 25 : వృద్ధుల సంక్షేమం, సంరక్షణ బాధ్యత వారి వారసులపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. వృద్ధుల సంక్షేమ సంరక్షణ చట్టం అమలు తీరుపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. వృద్ధుల సంరక్షణకు ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ చెప్పారు. వయోజన సంక్షేమశాఖ, పోలీసుల ద్వారా వృద్ధులకు న్యాయ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. గడిచిన మూడు నెలల్లో వృద్ధులకు ఏడు వీల్ చైర్స్, 30 వినికిడి యంత్రాలు ఉచితంగా పంపిణీ చేశామన్నారు. ఎవరికైనా అవసరాలు ఉంటే కలెక్టరేట్ ఆవరణలోని వయోజన సంక్షేమ శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. 60 సంవత్సరాలు దాటిన వృద్ధులు తమ వయస్సు పెరిగే కొద్దీ అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉన్నందున వారి ఆస్తిని పిల్లలకు సమానంగా పంచి ఇవ్వడం శ్రేయస్కరం అన్నారు. శరీరం బలహీన పడిన తర్వాత ఒత్తిడిలకు గురవడం, ఒకరు సరిగా చూడడం లేదని ఇబ్బందులు పడటం కంటే ముందుస్తు ప్రణాళికతో ఆస్తులను విభాగించడం మంచిదన్నారు. మారుతున్న కాలానుగుణంగా, మార్పులకు తగినట్టు వృద్ధులు తమ నిర్ణయాలను జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసే బాధ్యత కన్న బిడ్డలపై ఉంటుందన్నారు. కుమారులైన, కుమార్తెలకైన సమాన బాధ్యత ఉందని, ఆ మేరకు భారత చట్టాలు వర్తిస్తాయన్నారు. వృద్ధాప్యంలోకి వెళ్లిన వారికి ఆర్థిక ఆదరణ కొరకు వివిధ పథకాలు అమలవుతున్నాయని కలెక్టర్ చెప్పారు. ఆ పథకాలపై అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో నడుస్తున్న వృద్ధాశ్రమాల వివరాలను స్వర్ణ బాపట్ల వెబ్ సైట్ లో ఉంచాలన్నారు. వృద్ధాశ్రమాలపై ప్రజలకు ఉచితంగా ప్రచారం చేయాలన్నారు. విద్యా బోధన, పాఠ్యాంశాలతోపాటు నైతిక విలువలు పెంపొందించడానికి చిన్నారి దశ నుంచి పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. బాపట్ల పట్టణంలో వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలని వృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు జి వి బ్రహ్మం, శ్రీహరిరావు కలెక్టర్ ను కోరారు. పట్టణంలోని ఐదు కూడళ్ళ వద్ద ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని, జీబ్రా క్రాస్ లైన్స్, సిగ్నల్ లైటింగ్, హోమియోపతి వైద్యశాల ఏర్పాటు చేయాలన్నారు. తల్లిదండ్రులపై ఆప్యాయత, మమకారం పెరిగేలా విద్యా బోధనతోనే పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో వయోజన వృద్ధుల సంక్షేమ శాఖ ఏడి సువార్త, డి ఆర్ డి ఏ పీడీ బి.సింగయ్య, డి.ఎస్.పి జగదీష్ నాయక్, కమిటీలోని అనుబంధ శాఖల అధికారులు, వృద్ధుల సంక్షేమ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు - ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు నిర్వహణ

### కలెక్టరేట్‌లో నేత్రదాన పక్షోత్సవాల వాల్ పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

బాపట్ల జిల్లా ఆగస్టు 25 : జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ఈనెల 25 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు జరుగుతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన జాతీయ నేత్రదాన పక్షోత్సవాల బ్యానర్, కరపత్రాలను కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్ లో విడుదల చేశారు. జాతీయ అంధత్వ నివారణ దృష్టిలోప నివారణ కార్యక్రమాలు జరుగుతాయని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో విస్తృత ప్రచారం చేయాలని ఆయన సూచించారు. నేత్రదాన ప్రాధాన్యతను ప్రజలకు తెలియపరచాలన్నారు. గ్రామాలలోనూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అవకాశాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంధత్వ నివారణ అధికారి, డిసిహెచ్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ పద్మావతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇన్చార్జి అధికారి డాక్టర్ సోమ్లా నాయక్, అప్తమాలజి అధికారి శ్రీనివాస్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బంగారుపాళ్యం నడివీధిలో గల సత్యమ్మకు 108 బిందెలతో జలాభిషేకము.

మాజీ జెడ్పీ చైర్మన్ ఎం బి కుమార్ రాజా ఆధ్వర్యంలో సత్యమ్మ పూజలు.



చిత్తూరు జిల్లా బంగారుపాలెం ఆగస్టు 25: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం, బంగారుపాళ్యం వీధిలో గల నడి వీధిలో గల సత్యమ్మకు జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ ఎంబి కుమార్ రాజా ఆధ్వర్యంలో 108 బిందెలతో మహిళలు సత్యమ్మకు పూజలు చేసి వర్షాలు తొందరగా పడాలని వర్షాలు లేని కారణంగా రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉమాదేవి కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ ఆర్. కామరాజు బంగారు పాల్యం లో గల మహిళలు పాల్గొన్నారు

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకంలో 2026 వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా తనిఖీలు.



చిత్తూరు జిల్లా/ కాణిపాకం ఆగస్టు 25: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం ఐరాల మండలం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం 2026 వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా



మంగళవారం దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , మరియు జిల్లాలోని వివిధ శాఖల యంత్రాంగంతో క్యూలైన్లు, బస్టాండు, కాణిపాకం ఆలయం నందు, మరియు కాణిపాకం గ్రామంలో పర్యటించి విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగింది, ఎలక్ట్రికల్, మరియు ఫైర్ పై, షాపుల వారికి మరియు సిబ్బందికి అవగాహనలు తెలపడం జరిగింది. గ్రామం మాడా విధులలో తిరిగి తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, చిత్తూరు అగ్నిమాపక శాఖ అధికారి పెద్దిరెడ్డి, సిఐ శ్రీధర్ నాయుడు, ఐరాల ఎమ్మార్వో, ఆర్‌డబి, ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్, మండల అధికారులు, కాణిపాకం ఎస్ఐ నరసింహులు, ఇంజనీరింగ్ శాఖ ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు--సిద్ధంపల్లి మధ్య రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద మరమ్మత్తు పనులు జరుగుతున్నాయి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు, మహి న్యూస్, ఆగస్టు 25: చిత్తూరు--సిద్ధంపల్లి రైల్వే స్టేషన్ల మధ్య కి.మీ. 26/17--19 వద్ద ఉన్న రైల్వే లెవెల్ క్రాసింగ్ నెం.37 వద్ద రైల్వే ఓవర్‌హాల్ పనులు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధిక రోడ్డు, రైలు రాకపోకల కారణంగా లెవెల్ క్రాసింగ్ ప్రాంతం అరిగిపోవడంతో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని రైల్వే అధికారులు ఓవర్‌హాల్ పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ పనుల నేపథ్యంలో ఆగస్టు 26 నుంచి ఆగస్టు 30వ తేదీ వరకు లెవెల్ క్రాసింగ్ వద్ద రాకపోకలను నియంత్రించి, వాహనాల రాకపోకలను ప్రత్యామ్నాయ మార్గం ద్వారా మళ్లించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు, వాహనదారులు పనులు జరిగే కాలంలో ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించి రైల్వే అధికారులకు, పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

## కలలు కనకపోవడం నేరం : మోడీ

న్యూఢిల్లీ : కలలు కనకపోవడం నేరం అని ప్రధాని మోడీ విద్యార్థులకు చెప్పారు. పెద్ద కలలు కనాలి. ఆ కలల సాకారం చేసుకోవడానికి కార్యాచరణ ఉండాలని మోడీ విద్యార్థులకు సూచించారు. సిబిఎస్ఇ, ఐఎస్‌సిఇ, ఇతర బోర్డ్ ఎగ్జామ్స్ సమీపిస్తున్న తరుణంలో 'పరీక్షా పే చర్చ' 9వ ఎడిషన్ సందర్భంగా మోడీ ఎగ్జామ్ వారియర్స్‌తో సంభాషించారు. మోడీతో వివిధ రాష్ట్రాల విద్యార్థులు ముచ్చటించారు. గుజరాత్‌లోని దేవ్‌మోగ్రా, కోయంబత్తూరు, రారుపూర్, గౌహతిల నుంచి వచ్చిన విద్యార్థులతో ఆయన సంభాషణలు జరిగాయి. కలలు కనకపోవడం నేరం. కచ్చితంగా కలలు కనాలి. కానీ కలల్ని అనుకుంటే సరిపోదు. దానికితగ్గట్టుగా కార్యాచరణ ఉండాలి. జీవితంలో ప్రతిదానిలో సమతుల్యత ఉండాలి. మీరు ఒకవైపే వంగి ఉంటే కచ్చితంగా పడిపోతారు' అని మోడీ అన్నారు. నైపుణ్యాలు రెండు రకాలు. జీవిత నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాలు. ఎవరైనా దేనిపై దృష్టి పెట్టాలని నన్ను అడిగితే.. రెండింటిపై దృష్టి పెట్టమని చెబుతాను. ఇవి రెండు ఒకదానికొకటి ముడిపడి ఉంటాయి. అధ్యయనం చేయకుండా, గమనించకుండా, జ్ఞానాన్ని అన్వయించకుండా ఏదైనా నైపుణ్యాన్ని సంపాదించచ్చా? నైపుణ్యం ప్రారంభం జ్ఞానంతోనే.. దాని ప్రాముఖ్యతను తక్కువ అంచనా వేయలేము అని ప్రధాని విద్యార్థులకు సలహానిచ్చారు. విద్యను భారంగా భావించకూడదు. ఇందులో చొరవ, ప్రమేయం ఉండాలి. చిన్న చిన్న చదువులు విజయాన్ని అందివ్వవు జీవితం కేవలం పరీక్షల గురించి కాదు. విద్య మన అభివృద్ధికి ఒక మాధ్యమం మాత్రమే. మార్కులపై మాత్రమే దృష్టి పెట్టకుండా.. ప్రతి ఒక్కరూ తరగతి గదులు, పరీక్షలకు మించి జీవితంలో మెరుగుదలపై దృష్టి పెట్టాలి. కొన్నిసార్లు ఉపాధ్యాయులు పరీక్షలకు ముఖ్యమైన వాటిని మాత్రమే బోధిస్తారు. కానీ మంచి ఉపాధ్యాయుడు ప్రతిదీ బోధిస్తాడు. మొత్తం మెరుగుదలపై దృష్టి పెడతాడు అని మోడీ అన్నారు. ఈ సందర్భంగా అంధుల మహిళా క్రికెట్ టీమ్ సభ్యులను కలిసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. 'వారికి ఇళ్లు లేవు. వారు అంధులు. అయినప్పటికీ వారు ఆడటం నేర్చుకుని, వారి వైకల్యం ఉన్నప్పటికీ ఈ స్థాయికి చేరుకున్నారు. నేను వారి కథలు విన్నప్పుడు నా కళ్లలో నీళ్లు తిరిగాయి' అని ఆయన అన్నారు. కంఫర్ట్ జోన్ జీవితాన్ని రూపొందిస్తుందనే భ్రమలో మనం ఉండకూడదు. మనం ఎలా జీవిస్తామో దాని ద్వారా జీవితం ఏర్పడుతుంది. 2047 నాటికి మీరందరూ 35 -- 40 సంవత్సరాల మధ్య ఉంటారు. వికసిత్ భారత్‌ను నిర్మించడానికి నేను ఎవరి కోసం కష్టపడి పనిచేస్తున్నాను? మీరు కూడా దాని కోసం పని చేయకూడదా? అని అడిగారు. అలాగే దేశీయ తయారీకి మద్దతు ఇవ్వాలని యువ భారతీయులకు పిలుపునిచ్చారు. మనం భారతీయ ఉత్పత్తులను కొనుగోలు చేసి ఉపయోగించాలి అని నొక్కి చెప్పాలని ఆయన అన్నారు. గతేడాది సెప్టెంబర్ 17కి నాకు 75 సంవత్సరాలు పూర్తయ్యాయి. నాకు ఇంకా 25 సంవత్సరాలు మిగిలి ఉన్నాయి. నేను గతాన్ని లెక్కించను. మిగిలిఉన్నదాన్ని లెక్కించను. నేను ఎల్లప్పుడూ రాబోయే వాటిపై దృష్టి పెడతాను. విద్యార్థులు గత వైఫల్యాల గురించి ఆలోచించకుండా భవిష్యత్తు అవకాశాలపై దృష్టి పెట్టాలని మోడీ విద్యార్థులను కోరారు.

## వికసిత్ భారత్ రోడ్ మ్యాప్..

సుస్థిరాభివృద్ధిని కొనసాగిస్తూ సంస్కరణలను పరుగులు పెట్టించే లక్ష్యంతో రూపొందించిన రోడ్ మ్యాప్ కేంద్రం నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్. ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 9వ సారి ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ వికసిత్ భారత్ 2047 సాధనలో ముందడుగు.. గ్లోబల్ జియోపొలిటికల్ అస్థిరతల మధ్య దేశ ఆర్థిక వృద్ధిని నిలబెట్టేలా సంస్కరణాత్మక చర్యలు ఈ బడ్జెట్‌లో కొనసాగించారు. స్వాతంత్రానంతరం దేశ చరిత్రలో ఆదివారం రోజు బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి. బడ్జెట్లో మౌలిక సౌకర్యాలు కల్పన, రక్షణ రంగానికి ప్రాధాన్యత ఇచ్చారు. విద్య వైద్య రంగాలకి గత బడ్జెట్‌తో పోల్చుకుంటే కేటాయింపులు నామమాత్రంగా పెంచారు. నూతన జాతీయ విద్యా విధానం-2020కి అనుగుణంగా విద్యారంగానికి బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేకపోయారు. ఖేలో ఇండియా మిషన్, కంటెంట్ క్రియేటర్ ల్యాబ్‌ల ఏర్పాటు వంటి కార్యక్రమాలు తీసుకోవడం హర్షణీయం.

టాక్స్ హాలిడే.. డేటా సెంటర్లు..

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని, ప్రపంచ దేశాలతో పోటీ పడడానికి సెమీ కండక్టర్ల మిషన్ 2.0 ప్రతిపాదనలు దోహద పడుతాయి. ఈ డేటాసెంటర్ల ఏర్పాటు చేసే కంపెనీలకి ట్యాక్స్ హాలిడే ప్రకటించడం కీలక నిర్ణయం. టాక్స్ హాలిడే ప్రకటించడం వల్ల క్లౌడ్ స్టోరేజ్ కంపెనీలకు భారీ ప్రయోజనం చేకూరుతుంది.

పొదుపు వద్దు.. వినియోగం ముద్దు..

గత దశాబ్ద కాలంలో ప్రజల జీవన విధానాలను గమనిస్తే వారి జీవన ప్రమాణాలు పెరుగుతూ, క్రమంగా పొదుపు తగ్గుతూ, అప్పులు పెరుగుతూ వస్తున్నాయి. గతంలో ప్రపంచ దేశాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకున్నప్పటికీ మన పొదుపు విధానాలు మాత్రమే మనలను కాపాడాయి. తక్కువ సంపాదించే వారి కన్నా, తక్కువ పొదుపు చేసే వారికే ఆర్థిక కష్టాలు వస్తాయి అని గాంధీజీ చెప్పిన మాటలు మనం గమనంలోకి తీసుకోవాలి. కానీ నూతన ఆదాయపన్ను చట్టం ద్వారా సేవింగ్స్ కన్నా వినియోగం పెంచడం ద్వారా మాత్రమే ఆర్థిక అభివృద్ధి సాధిస్తామని ప్రభుత్వం ఆశిస్తున్నట్లు స్పష్టం అవుతుంది.

## విలువైన కలప - వాటాలతో మాయం...

చెరువు మీద కలపను కంపెనీలకు తరలించారా?
వచ్చిన మొత్తంలో ఇరిగేషన్ అధికారి వాటా ఎంత?
నగుటూరు- వీర్లగునపాడు ఒప్పందం ఎవరికోసం?
సుమారు 40 లక్షల రూపాయల కలప కథ ఏంటి?



ఓజిలి, అగస్టు 25, మాహి న్యూస్: ఒకటి కాదు, రెండు కాదు, సుమారు 40 లక్షల రూపాయలు విలువచేసే చెరువు మీద కలపను అక్రమంగా తొలగించి, పక్కనే ఉన్న కంపెనీలకు అమ్మిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తిరుపతి జిల్లా ఓజిలి మండలంలోని నగుటూరు, వీర్లగునపాడు గ్రామ పరిధిలో ఉన్న అతిపెద్ద చెరువు కట్ట పనులకు భారీ మొత్తంలో చెట్లు అడ్డుగా ఉన్నాయని ఓజిలి మండలం ఇరిగేషన్ అధికారి కొందరు రాజకీయ నాయకులతో చేతులు కలిపి సుమారు 40 లక్షల రూపాయల విలువచేసే చెరువుకు సంబంధించిన కలపను అక్రమంగా అమ్ముకుని సొమ్ము చేసుకున్నట్లు తెలిసింది. గత కొన్ని రోజుల క్రితం జరిగిన ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడం గమనార్హం.

అధికారులు గ్రామసభలు నిర్వహించారా..

గ్రామాల అంతర్భాగంలో కొన్ని పనులకు సంబంధించి, సంబంధిత అధికారులు గ్రామ సభలు ఏర్పాటుచేసి, తదితర సూచనలు, సలహాలు పాటిస్తూ, నిబంధనల ప్రకారం తీర్మానం చేసుకొని నివేదికలు ద్వారా పనులు ప్రారంభించాల్సి ఉంటుంది. కాగా చెరువు కట్ట ప్రాంతంలో కలపను తొలగించాలనుకునే ప్రక్రియలో ఓజిలి మండల ఇరిగేషన్ అధికారులు పంచాయతీ రెవెన్యూ అధికారులను కలుపుకొని, ప్రభుత్వ నియమాలకు అనుగుణంగా చెరువు కలపను వేలం ద్వారా తొలగించాల్సింది పోయి, భారీ మొత్తంలో ప్రభుత్వానికి రావాల్సిన లక్షల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడానికి ప్రభుత్వ అధికారులే కారకులుగా మారారు. గుట్టుచప్పుడు కాకుండా కలపను తొలగించి అమ్ముకోవడంతోపాటు వాటాలు కూడా పంచుకున్నట్లు స్థానికంగా పెద్ద ఎత్తున చర్చ నడుస్తుండడం ప్రస్తుతం ఓజిలి మండలంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

ఫారెస్ట్, పంచాయతీ అనుమతులు తీసుకోలేదా..

ప్రభుత్వ నిబంధనల ప్రకారం అత్యధిక మోతాదులో చెట్లను తొలగించాలంటే అటవీశాఖ అధికారులు నుండి కూడా కొన్ని అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే జరిగిన ఈ అవినీతి కుంభకోణంలో ఫారెస్ట్ అధికారుల ప్రమేయం లేదని, తమ నుండి పూర్తిస్థాయి అనుమతులు అధికారికంగా ఇవ్వలేదని చెప్తుండడం గమనించాల్సిన విషయం. నగుటూరు చెరువు ప్రాంతంలో చెట్ల అంచనా అటవీ శాఖ వేయలేదని, ఎలాంటి నివేదికలు ఇరిగేషన్ మరియు పంచాయతీ శాఖకు ఇవ్వలేదని తేల్చింది. అదేవిధంగా పంచాయతీ అధికారులు కూడా జరిగిన ఈ సంఘటనపై తమకు ఎలాంటి సంబంధం లేదని, గత మూడు రోజులుగా దీనిపై సోషల్ మీడియాలో వస్తున్న వార్తాకథనాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని మంగళవారం ఓజిలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి నారాయణరెడ్డి తెలిపారు. అంతేకాకుండా కలప తొలగించిన విధివిధానాలపై సంబంధిత పంచాయతీ అభివృద్ధి అధికారి, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారిలను తమ శాఖ పరిధిలో దర్యాప్తు చేయాలని ఎంపీడీవో ఆదేశించినట్లు తెలిసింది.

ప్రభుత్వ చెరువు గ్రామంలో కొందరికి సొత్తా...

చెరువు మా గ్రామానికి సంబంధించింది కనుక చెరువు మీద పూర్తి అధికారం కూడా గ్రామస్తులకే ఉంటుందని మాట్లాడుతున్న కొంతమంది అవగాహన రహితుల వ్యాఖ్యలు జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం దుమారంగా మారింది. చెరువు ఏ ఒక్కరి సొత్తు కాదని, గ్రామ పరిధిలో చెరువులు ఉన్నంత మాత్రాన గ్రామస్తుల సొంతం కాదని జిల్లాలోని కొందరు మానవ హక్కుల సభ్యులు ఘాటుగా స్పందించారు. ప్రభుత్వ ఆస్తిగా ఉన్న చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులతో పాటు ప్రజలందరికీ ఉంటుందని, చెరువుపై వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాలోకి పంపించాలని, అదేవిధంగా చెరువు అభివృద్ధి పనులు కూడా ప్రభుత్వ ఖజానాలోనుండే ఖర్చు చేయాల్సి ఉంటుందని వారు అన్నారు. అయితే తిరుపతి జిల్లా ఓజిలి మండలంలో నగుటూరు ప్రాంతంలోని ఈ చెరువు బలోపేతంతో పాటు చెరువుకు సంబంధించిన అభివృద్ధి పనులు నిమిత్తం ప్రభుత్వం ఇరిగేషన్ శాఖ ద్వారా సుమారు ఒక కోటి ఇరవై లక్షల రూపాయలు ప్రస్తుతం ఖర్చు చేయడానికి సిద్ధపడినట్లు సమాచారం. అయితే దీనిపై కూడా స్పందించిన కొందరు మానవ హక్కుల నేతలు ఇంత భారీ మొత్తంలో ప్రభుత్వం ఖర్చు చేస్తున్న సొమ్ము కేవలం నగుటూరు, వీర్లగునపాడు గ్రామస్తులు నుండి ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం ఒక్కటే కాదని, ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రాంతాలతో సంబంధం లేకుండా ప్రజలందరి కష్టార్జితం ఉంటుందని అన్నారు.

కలప లెక్క తేల్చండి. ప్రజలకు లెక్క చెప్పండి.

ఓజిలి మండలంలో నగుటూరు చెరువు కలప విషయంలో జరిగిన అక్రమ లెక్కలు బహిర్గతం చేయాలని, ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు ప్రజాధనాన్ని దోచుకోవడానికి ప్రయత్నిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని ప్రజలే ఈ సంఘటనపై స్పష్టమైన హెచ్చరికలు జారీ చేస్తున్నారు. చెరువుపై ఉన్న విలువైన కలపను తొలగించిందెవరని, అందుకు సహకరించిన అధికారుల వివరాలు, నేటి వరకు దానిపై తీసుకున్న చర్యలు, కలప అమ్మకం, కొనుగోలు, వచ్చిన లాభం ఎంత, ఎవరి దగ్గర ఆ డబ్బులు ఉన్నాయనే పూర్తి లెక్కలతో ప్రజలకు సమాచారం అందించాలని తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఈ సంఘటనపై స్వచ్ఛంద సేవా సంస్థలు సైతం డిమాండ్ చేస్తున్నాయి. తిరుపతి జిల్లా కలెక్టర్ దీనిపై సమగ్ర విచారణ జరిపి ప్రజాధనం అక్రమార్కుల జేబుల్లోకి వెళ్లకుండా ప్రభుత్వ ఖజానాలో వేరే విధంగా చూడాలని, దీనంతటికీ కారకులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా జీపులు, టాక్సీ డ్రైవర్లతో సమన్వయ సమావేశం



తిరుపతి, మహి న్యూస్, ఆగస్టు 25 : తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రవాణా సేవలు అందించేందుకు పోలీసు మరియు రవాణా శాఖల ఆధ్వర్యంలో జీపులు, సుమోలు, టాక్సీ డ్రైవర్లు మరియు వివిధ స్టాండ్‌ల అసోసియేషన్ సభ్యులతో సమన్వయ సమావేశం తిరుపతిలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్, తిరుపతి ట్రాఫిక్ డీఎస్పీ కొండయ్య, సాయీరా రమేష్, ట్రాఫిక్ సీఐ భాస్కర్ నాయక్, మోటార్ వాహన తనిఖీ అధికారులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, అతికా నాజ్ పాల్గొని డ్రైవర్లకు పలు ముఖ్యమైన సూచనలు, మార్గదర్శకాలను అందించారు.


జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ... శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుపతికి దేశం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున జీపులు, సుమోలు, టాక్సీ డ్రైవర్లు బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో, భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేయడం, అనుమతించిన ప్రయాణికుల సంఖ్యకు మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం, వాహనాలను నిర్లక్ష్యంగా నడపడం వంటి చర్యలకు పాల్పడరాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి నుంచి తిరుమల, తిరుచానూరు, శ్రీకాళహస్తి, కాణిపాకం మరియు ఇతర ప్రముఖ దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలకు ప్రయాణికుల నుంచి ప్రభుత్వం/రవాణా శాఖ నిర్దేశించిన లేదా సమావేశంలో సూచించిన నిర్ణీత చార్జీలను మాత్రమే వసూలు చేయాలని డ్రైవర్లకు సూచించారు. భక్తుల నుంచి అదనపు చార్జీలు వసూలు చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. వాహనాల ఫిట్‌నెస్, పర్మిట్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలు సక్రమంగా ఉండేలా ముందుగానే తనిఖీ చేసుకోవాలని సూచించారు. డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, అతివేగంగా వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలకు పూర్తిగా దూరంగా ఉండాలని తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ పోలీసుల సూచనలు, ట్రాఫిక్ మళ్లింపులు, పార్కింగ్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

తిరుపతి ట్రాఫిక్ డీఎస్పీ కొండయ్య మాట్లాడుతూ... బ్రహ్మోత్సవాల సమయంలో ట్రాఫిక్ నిర్వహణకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. డ్రైవర్లు ట్రాఫిక్ పోలీసులతో పూర్తిగా సహకరించాలని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం తమ ప్రధాన బాధ్యతగా భావించాలని సూచించారు. రోడ్డుపై అనవసరంగా వాహనాలను నిలిపివేయడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం, నో-పార్కింగ్ ప్రాంతాల్లో వాహనాలను నిలపడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని తెలిపారు. ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు పోలీసులు సూచించే ప్రత్యామ్నాయ మార్గాలు, వాహనాల నిలుపుదల ప్రాంతాలు మరియు ట్రాఫిక్ మళ్లింపులను డ్రైవర్లు తప్పనిసరిగా పాటించాలని కోరారు.

సాయీరా రమేష్ మాట్లాడుతూ...

వాహనాలను నడిపే సమయంలో రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ముఖ్యంగా సీటు బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, ప్రయాణికుల భద్రత, వాహన స్థితి వంటి అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. వాహనంలో ప్రయాణించే ప్రతి ప్రయాణికుడి భద్రతకు డ్రైవర్ బాధ్యత వహించాలని, బ్రహ్మోత్సవాల సమయంలో అధిక రద్దీ ఉన్నందున మరింత అప్రమత్తంగా వాహనాలు నడపాలని తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల సేవలో భాగస్వాములవుతున్న డ్రైవర్లు పోలీసు, రవాణా శాఖలకు సహకరిస్తూ తిరుపతి నగరానికి మంచి పేరు తీసుకురావాలని అధికారులు కోరారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు బ్రహ్మోత్సవాల సమయంలో పాటించాల్సిన ట్రాఫిక్, రవాణా మరియు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. భక్తుల భద్రత, సౌకర్యమే ప్రధాన లక్ష్యంగా పోలీసు మరియు రవాణా శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తాయని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో సుమోలు, జీపులు, టాక్సీ అసోసియేషన్ సభ్యులతో పాటు తిరుపతిలోని వివిధ వాహన స్టాండ్‌ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## యోగా, ప్రకృతి వైద్యం ద్వారా నివారణ ఆరోగ్య సంరక్షణపై అవగాహన



### తిరుపతి మహతి ఆడిటోరియం నందు 29, 30 తేదీల్లో అవగాహన కార్యక్రమాలు

తిరుపతి, మహి న్యూస్, ఆగస్టు 25: యోగా, ప్రకృతి వైద్యం ద్వారా నివారణ ఆరోగ్య సంరక్షణ, డిజిటల్ వెల్నెస్‌పై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయుష్ విభాగం, వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తిరుపతిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆయుష్ శాఖ అధికారులు, వైద్యులు, వాలంటీర్లు, డా. మంతెన సత్యనారాయణ రాజు అనుచరులు, సీనియర్ ఫాలోవర్స్ కలసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, మంగళవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. తిరుపతిలోని మహతి కళాక్షేత్రం నందు అగస్టు 29న విద్యార్థులకు, అగస్టు 30న ఉద్యోగులు మరియు ప్రకృతి వైద్య అనుయాయులకు ఈ కార్యక్రమాలను నిర్వహించనున్నారన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ సలహాదారు (యోగా మరియు ప్రకృతి వైద్యం), ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు, అలాగే బెటర్ లివింగ్ సీర్స్ టెక్నాలజీస్ వైస్ ప్రెసిడెంట్, డిజిటల్ వెల్నెస్ కోచ్ శ్రీ బాల కిషోర్ ముఖ్య ప్రసంగీకులుగా పాల్గొంటారని తెలిపారు.

కార్యక్రమ వివరాలు

ఉదయం 9.45 గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుంది. అనంతరం ఉదయం 10.00 నుంచి 11.30 గంటల వరకు "నివారణ ఆరోగ్య సంరక్షణ" అంశంపై డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు అవగాహన కల్పిస్తారని,ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు "డిజిటల్ వెల్నెస్" అంశంపై శ్రీ బాల కిషోర్ ప్రసంగిస్తారన్నారు.

మధ్యాహ్నం 2.00 నుంచి 3.30 గంటల వరకు "ఆహారమే ఔషధం -- వంటిల్లే వైద్యశాల" అనే అంశంపై డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు అవగాహన కల్పిస్తారు. అనంతరం మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు "డిజిటల్ డిటాక్స్" అంశంపై శ్రీ బాల కిషోర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ప్రస్తుత జీవనశైలిలో ఆరోగ్య సమస్యలను ముందుగానే నివారించుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవరచుకోవడం, యోగా--ప్రకృతి వైద్య విధానాల ప్రాధాన్యతను తెలుసుకోవడంతో పాటు, డిజిటల్ పరికరాల వినియోగాన్ని సమతుల్యం చేసుకోవడం, డిజిటల్ డిటాక్స్ ద్వారా మెరుగైన జీవనశైలిని పాటించడం వంటి అంశాలపై ఈ కార్యక్రమాల్లో అవగాహన కల్పించనున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, ప్రకృతి వైద్య అనుయాయులు మరియు ఆసక్తి ఉన్న వారు ఈ అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

